| అపొస్తలుల కార్యములు | | The Book of Acts |
|---|---|---|
| అపొస్తలుల కార్యములు 1వ అధ్యాయము | | Acts Chapter 1 |
| ఓ థెయొఫిలా, యేసు తాను ఏర్పరచుకొనిన అపొస్తలులకు పరిశుద్ధాత్మ ద్వారా ఆజ్ఞాపించిన | 1 | The former treatise have I made, O Theophilus, of all that Jesus began both to do and teach, |
| తరువాత ఆయన పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు, ఆయన చేయుటకును, బోధించుటకును ఆరంభించిన వాటన్నిటిని గూర్చి నా మొదటి గ్రంథమును రచించితిని | 2 | Until the day in which he was taken up, after that he through the Holy Ghost had given commandments unto the apostles whom he had chosen: |
| ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారి కగపడుచు, దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచు అనేక ప్రమాణములను రుజువులను చూపి వారికి తన్నుతాను సజీవునిగా కనపరచుకొనెను. | 3 | To whom also he shewed himself alive after his passion by many infallible proofs, being seen of them forty days, and speaking of the things pertaining to the kingdom of God: |
| ఆయన వారిని కలుసుకొని ఈలాగు ఆజ్ఞాపించెను – –" మీరు యెరూషలేము నుండి వెళ్ళక, నా వలన వినిన తండ్రియొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి. | 4 | And, being assembled together with them, commanded them that they should not depart from Jerusalem, but *wait for the promise of the Father, which, saith he, ye have heard of me.* |
| యోహాను నీళ్ళతో బాప్తిస్మమిచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరు" అనెను. | 5 | *For John truly **baptized** with water; but ye shall be baptized with the Holy Ghost not many days hence.* Matt 3:6, John 1:25, John 3:23, Acts 10:37, Acts 19:4 |
| కాబట్టి వారు కూడి వచ్చినప్పుడు– ప్రభువా, ఈ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగగా, | 6 | When they therefore were come ogether, they asked of him, saying, Lord, wilt thou at this time restore again the kingdom to Israel? |
| ఆయన–"కాలములను, సమయములను తండ్రి తన స్వాధీన మందుంచుకొని యున్నాడు. దానిని తెలిసికొనుట మీ పనికాదు. | 7 | And he said unto them, *It is not for you to know the **times** or the seasons, which the Father hath put in his own power.* Zech 14:7, Matt 24:36, 1st Thess 5:2, 2nd Pet 3:10 |
| అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములందంతట భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురు" అని వారితో చెప్పెను. | 8 | *But ye shall receive power, after that the Holy Ghost is come upon you: and ye shall be witnesses unto me both in Jerusalem, and in all Judaea, and in Samaria, and unto the uttermost part of the earth.* |
| ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండా ఒక మేఘముఆయనను కొనిపోయెను. ఆయన వెళ్ళుచుండగా | 9 | And when he had spoken these things, while they beheld, he was taken up; and a cloud received him out of their sight. |
| వారు ఆకాశము వైపు తేరి చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములుధరించుకొనిన ఇద్దరు మనుష్యులువారియొద్ద నిలిచి | 10 | And while they looked stedfastly toward heaven as he went up, behold, two men stood by them in white apparel; |
| – గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చు<br>కొనబడిన ఈ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి. | 11 | Which also said, Ye men of Galilee, why stand ye gazing up into heaven? this same Jesus, which is taken up from you into heaven, shall so **come** in like manner as ye have seen him go into heaven. 1st Cor 11:26, Rev 1:7 |
| అప్పుడు వారు ఒలీవల వనమనబడిన కొండనుండి,యెరూష లేమునకు తిరిగి వెళ్లిరి. ఆ కొండ యెరూషలేమునకు విశ్రాంతి దినమున నడవదగినంత సమీపమున ఉన్నది. | 12 | Then returned they unto Jerusalem from the mount called Olivet, which is from Jerusalem a sabbath day's journey. |
| వారు పట్టణములో ప్రవేశించి, తాము బసచేయుచుండిన మేడగదిలోనికి ఎక్కిపోయిరి. వారెవరనగా– పేతురు, యోహాను, యాకోబు, అంద్రెయ, ఫిలిప్పు, తోమా, బర్తలోమయి, మత్తయి, అల్ఫయి కుమారుడగు యాకోబు, జెలోతే అనబడు సీమోను, యాకోబు కుమారుడగు యూదా అనువారు. | 13 | And when **they** were come in, they went up into an upper room, where abode both Peter, and James, and John, and Andrew, Philip, and Thomas, Bartholomew, and Matthew, James the son of Alphaeus, and Simon Zelotes, and Judas the brother of James. Matt 10:2-4 Mark 3:14-19, Luke 6:13-16 |
| వీరందరును, వీరితో కూడా కొందరు స్త్రీలును, యేసు తల్లియైన మరియయు, ఆయన సహోదరులును ఏక మనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి. | 14 | These all continued with one accord in prayer and supplication, with the women, and Mary the mother of Jesus, and with his **brethren**. Matt 12:46, 13:55, Mark 3:31, 6:3, Luke 8:19, John 2:12, John 7:3, 5, 1st Cor 9:5, Gal 1:19 |

| | | |
|---|---|---|
| ఆ కాలమందు ఇంచుమించు నూట ఇరువది మంది సహోదరులు కూడి యుండగా పేతురు వారి మధ్య నిలిచి ఇట్లనెను – | **15** | And in those days Peter stood up in the midst of the disciples, and said, (the number of names together were about an hundred and twenty,) |
| “సహోదరులారా, యేసును పట్టుకొనిన వారికి త్రోవ చూపిన యూదాను గూర్చి పరిశుద్ధాత్మ దావీదు ద్వారా పూర్వము పలికిన లేఖనము నెరవేరవలసి యుండెను. | **16** | Men and brethren, this scripture must needs have been fulfilled, which the Holy Ghost by the mouth of David spake before concerning **Judas**, which was guide to them that took Jesus. Matt 26:47, Mark 14:43, Luke 22:47, John 18:3 |
| అతడు మనలో ఒకడుగా ఎంచబడినవాడై, ఈ పరిచర్యలో పాలుపొందెను. | **17** | For he was numbered with us, and had obtained part of this ministry. |
| ఈ యూదా ద్రోహమువలన సంపాదించిన రూకలనిచ్చి యొక పొలము కొనెను. అతడు తలక్రిందులుగా పడి నడిమికి బద్దలైనందున అతని పేగులన్నియు బయటికి వచ్చెను. | **18** | Now this man purchased a field with the reward of iniquity; and **falling** headlong, he burst asunder in the midst, and all his bowels gushed out. 2nd Sam 17:23, Matt 27:5 |
| ఈ సంగతి యెరూషలేములో కాపురమున్న వారికందరికి తెలియవచ్చెను గనుక వారి భాషలో ఆ పొలము అకెల్దమ అనబడియున్నది. దానికి రక్తభూమి అని అర్థము. | **19** | And it was known unto all the dwellers at Jerusalem; insomuch as that field is called in their proper tongue, Aceldama, that is to say, The field of blood. |
| ఇందుకు ప్రమాణముగా – “వారి పాళెము పాడవును గాక!<br>వారి గుడారములలో ఎవడును ఉండక పోవును గాక” (కీర్తనలు 69:25) “వాని జీవిత దినములు కొద్దివగును గాక! వాని ఉద్యోగమును వేరొకడు తీసుకొనును గాక” (కీర్తన 109:8) అని వ్రాయబడియున్నది. | **20** | For it is written in the book of Psalms, Let his habitation be desolate, and let no man dwell therein: and his bishoprick let another take. Psa 69:25 |
| కాబట్టి యోహాను బాప్తిస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మన యొద్దనుండి పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు, ఆయన మన మధ్య సంచరించుచుండిన కాలమంతయు | **21** | Wherefore of these men which have companied with us all the time that the Lord Jesus went in and out among us, |
| మనతో కలసియున్న వీరిలో ఒకడు, మనతో కూడా ఆయన పునరుత్థానమును గూర్చి సాక్షియై యుండుట ఆవశ్యకమని చెప్పెను. | **22** | Beginning from the baptism of John, unto that same day that he was taken up from us, must one be ordained to be a witness with us of his resurrection. |
| అప్పుడు వారు యూస్తు అను మారుపేరుగల బర్సబ్బా అనబడిన యేసేపు, మత్తీయ అను ఇద్దరిని నిలువబెట్టి, | **23** | And they appointed two, Joseph called Barsabas, who was surnamed Justus, and Matthias. |
| ఇట్లని ప్రార్థన చేసిరి – ‘అందరి హృదయములను ఎరిగియున్న ప్రభువా, తన చోటికి పోవుటకు యూదా తప్పిపోయి పోగొట్టుకొనిన ఈ పరిచర్యలోను, | **24** | And they prayed, and said, Thou, Lord, which knowest the **hearts** of all men, shew whether of these two thou hast chosen, 1st Sam 16:7, Psa 7:9, John 2:24, Rom 8:27, Rev 2:23 |
| అపొస్తలత్వములోను పాలుపొందుటకు వీరిద్దరిలో నీవు ఏర్పరచు కొనిన వానిని కనపరచు మనిరి. | **25** | That he may take part of this ministry and apostleship, from which Judas by transgression fell, that he might go to his own place. |
| అంతట వారు వీరిని గూర్చి చీట్లు వేయగా మత్తీయ పేరట చీటి వచ్చెను గనుక అతడుపదకొండుమందిఅపొస్తలులతో కూడా లెక్కింపబడెను | **26** | And they gave forth their lots; and the lot fell upon Matthias; and he was numbered with the eleven apostles. |